నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 09, నవంబర్ 2024 పేజీలు - 8

# యాదాద్రీశుని సేవలో సీఎం

## త్వరలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు

## ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులను ఆదేశించిన సీఎం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ్మస్వామి వారిని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, సీఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, యమ్‌పీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, దేవాదాయశాఖ కమీష నర్ హనుమంత్ కె.జండగే జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ సిపి సుధీర్ బాబు వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారా ధన సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు ఆలయంలోనికి ప్రవేశించారు. ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానం తరం గౌరవ ముఖ్యమంత్రికి మిగతా 2లో

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పేదమధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి డాక్టర్లను కోరారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధు గైనిక్ జనరల్ అండ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ ను ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గల్లీ అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, డాక్టర్లు కార్తీక్ గోపతి, సింధు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, గజ్జి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, టిపిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు గాయత్రి భాస్కర్, ఓరుగంటి నాగేశ్వరరావు, కుంట సైదులు, యడ్ల విజయ్ పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యాలయాల్లో భద్రపరచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

పూరించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాలను ఎంపీడీవో కార్యాలయాలలో భద్రపరచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఈ నెల 9 నుండి నిర్వహించనున్న ఫారాలు నింపే కార్యక్రమాన్ని తప్పులు లేకుండా చేయాలని ఆమె అన్నారు. ఈ విషయమై శుక్రవారం ఆమె జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఎన్యుమరేటర్లు ఫారాల భద్రతతో పాటు, రిజిస్టర్లను ఖచ్చితంగా నిర్వహించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫారాలలో కుటుంబ వివరాలన్నీటిని నింపడంతో పాటు, డేటా ఎంట్రీని చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను, కంప్యూటర్లను గుర్తించాలని తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా వాడిన కంప్యూటర్లను సమగ్ర సర్వేకు వినియోగించుకోవాలని, ఒకవేళ సరిపోనట్లయితే కొత్తవి గుర్తించాలని చెప్పారు. ఎన్యుమరేటర్లు సర్వే పూర్తి చేసిన అనంతరం వారికి కేటాయించిన కార్యాలయానికి వెళ్లి డేటా ఎంట్రీ చేయించాలని చెప్పారు. తర్వాత తిరిగి ఫారాలను అక్కడే భద్రపరచాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు ఈ టెలికాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శూభాకాంక్షలు తెల్పిన విద్యార్థులు




భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎన్ఎస్‌యుఐ నాయకులు చందు ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శూభాకాంక్షలు తెల్పారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : వరి ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. చింతపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి.. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. తేమశాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాఫీలు కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే, రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని ఆమె తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొను గోళ్లను వేగవంతం చేయాలని, అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇంకా ఎక్కువ లారీలను పంపించడం జరుగు తుందని, అలాగే గోదాములలో ధాన్యం అన్లోడ్ జాప్యం జరగకుండా తక్షణమే అన్లోడ్ చేసుకోవాలని ఆమె మిల్లర్ల ను కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోలు వేగవంతంతో పాటు, ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలి. తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని బస్తాలలో ఎందుకు నింపారని అధికారులను ఆమె మందలించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి. వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా సహకార శాఖ అధికారి. పత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

సూర్య



# సీనియర్ జర్నలిస్ట్ హరికిషన్ మృతికి నివాళులు



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరి కిషన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మునగాల ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా ఎన్నో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ఆ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని ఆయన మృతి జర్నలిస్టు సంఘాలకి తీరని లోటు అని అన్నారు. అనంతరం ఆయన భౌతికాయం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ హరి కిషన్ మృతికి పలువురు నాయకులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో డి.ఎస్.పి పార్థసారథి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిపిఐ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్ రావు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు కొప్పులు జైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, శంకర్ రవి పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజల దృష్టి మళ్లించడానికి పాదయాత్ర



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ప్రజల దృష్టి మళ్లించడానికి పాదయాత్ర చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలు దృష్టి మళ్లించడానికి పాదయాత్ర ఒక నాటకమని అన్నారు. ఎన్నికల్లో వృద్ధాప్య పెన్షన్ 4000, నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసారన్నారు. రైతుబంధు 7500 ఎకరంకి ఇస్తానని, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేసారని తెలిపారు గృహీలకు నెలకు 2500 ఇస్తానని మహిళలను కూడా మోసం చేశాడన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను కొంత రాష్ట్ర వాటా వేసి తామే మొత్తం ఐదు లక్షలు ఇచ్చినట్టు ఇందిరమ్మ ఇండ్ల పేర్లతో సొంత పార్టీ కార్యకర్తలు కమిటీలు వేసుకోవటం ఎంతవరకు సమంజసం కాదన్నారు.

# అడవిదేవులపల్లి పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ తనికి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : అడవి దేవులపల్లి పోలీసు స్టేషన్‌ను శుక్రవారం తనికి చేసిన మిర్యాలగూడ డీఎస్పీ రాజ శేఖర్ రాజు సిబ్బంది పనితీరు, రికార్డుల పరిశీలన, నెరముల గురించి వాకబు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడవి దేవులపల్లి ఎస్ఐ శేఖర్, సిబ్బంది హాజరయ్యారు.

# పేద విద్యార్థులు కృషితో పోటీ పరీక్షల్లో రాణించాలి

## మండల విద్యాధికారి కళారాణి



**చివ్వెంల :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు దాతలు అందించే ఉచిత స్టడీ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలి అని చివ్వెంల మండల విద్యాధికారి జీ కళారాణి విద్యార్థులకు ఉద్భోధించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్‌పీహెచ్‌యస్ హైస్కూల్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు యన్‌యంయంయస్ ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జీ కళారాణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిపియుయస్ అందిస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ ఉచిత స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని స్కాలర్షిప్ కు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్, మాధవి, శ్రీనివాస్, కృష్ణ, నాగార్జున చారి, జాని రెడ్డి శంకర్, బాసు, భవాని సంఘమిత్ర, మణి, వెంకట రమణాచారి, విద్య శ్రీ మల్సూర్, నీలోఫర్, రమాదేవి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతిరావు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధును శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగులవంచ తిరుపతిరావు, మేకల వెంకట్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు షేక్ సిరాజ్, వనమాల మహేందర్, కొండ్రపల్లి గిరి, వెలుగు శంకర్, కుందారపు యాదగిరి, మేడి లింగయ్య, పోలేపల్లి యాదయ్య, షేక్ రియాజ్, జాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఐ.గా మహ్మద్ అబ్దుల్ రఫీ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండల తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గా మహ్మద్ అబ్దుల్ రఫీ గురువారం బాధ్యతలు చేపట్టారు. నల్లగొండలో భూసేకరణ అధికారి కార్యాలయంలో యూనిట్ 2లో ఆర్.ఐ.గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ పై వచ్చారు. ఇక్కడ ఆర్.ఐ.గా పనిచేసిన చిట్లం బట్ల రాజు నల్లగొండకు బదిలీ అయ్యారు.

# మాల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కోశాధికారిగా పంగనూరు

## శుభాకాంక్షలు తెలిపిన ట్రేడర్స్, రైతులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడిగా సాయిరెడ్డిగూడెం సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేశగొని రవీందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కోశాధికారిగా పంగనూరు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షునితోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎన్నికైన శ్రీనివాసును రైతులు, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# యాదాద్రీశుని సేవలో సీఎం

(మొదటిపేజీ తరువాయి)

మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ముఖ్యమంత్రి, మంత్రులను శాలువాతో సత్కరించారు. స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త వారి ప్రసాదాన్ని అందచేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి టిటిడి తరహాలో ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి కార్యకలాపాలపై ముఖ్యమంత్రి గారు సమీక్షించి పలు సూచనలు చేశారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ దేవస్థానాన్ని యాదాద్రికి బదులుగా భక్తులు పిలుచుకునే విధంగానే అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగానే వ్యవహారికంలోకి తీసుకురావాలి. గోశాల నిర్వహణకు ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలి. గతంలో ఉన్నట్టుగానే భక్తులు కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి కావాలి.ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయడానికి వీలుగా నిధుల మంజూరు. వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలు తయారు చేయాలి. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలి.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందించిన రోటరీ క్లబ్ అఫ్ భువనగిరి సెంట్రల్

బొమ్మలరామారం మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని పెద్ద పర్వతాపురం సాయిధామం శ్రీ సాయి విధ్యాధామం హైస్కూల్ విద్యార్దులకు రొటరీ క్లబ్ అఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో డా॥ంపల్ల బుచ్చిరెడ్డి అధినేత కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అవుషాపూర్ సౌజన్యంతో విద్యార్దులకు స్పోర్ట్స్ కిట్స్ సుమారు రూ॥13వేల విలువగల వాటిని అందించడం జరిగినది.వీటిని సాయి ధామం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వామి శ్రీ రామానంద ప్రభుజీ మరియు మాజీ అధ్యక్షులు గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి చేతుల మీదగా అందించినారు.ఈ సందర్భంగా వారు మాటలాడుతు విద్యార్దులు చదువుతో పాటు ఆట పాటలలో పాల్గోని మంచి ఆరోగ్యంను పోంద వచ్చునని తెల్పారు.రోటరఅ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడినారు.ఈ కార్యక్రమములో చంద్రారెడ్డి,జ్యోతి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వలిగొండ మండలం సంగం గ్రామంలో శుక్రవారం మూసి పునర్జీవం కోసం తలపెట్టే పాదయాత్ర సందర్భంగా మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులను ఎస్ఐ సైదులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మూసి సుందరీకరణ చేయడం మేము స్వాగతిస్తున్నాం కానీ మమ్ములను అక్రమ అరెస్టు చేయడం సరికాదని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేక ప్రజల ద్రుష్టి ని మరల్చి మూసీ సుందరికరణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారిలో చిత్తలూరు, మాదారం, ఊట్కూరు, వంగమర్తి, అడ్లూర్, తుడిమిడి తదితర గ్రామాల నాయకులు ఉన్నారు.

***గుండాల :*** బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడానికి వెళ్తుండగా గుండాల పోలీస్‌లు



అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ యాత్ అధ్యక్షులు అట్లా రంజిత్ రెడ్డి మండల జెనరల్ సెక్రటరీ గడ్డమిది మహెూదయ్ యూత్ జనరల్ సెక్రటరీ జటంగి రాజు విద్యార్థి జనరల్ సెక్రటరీ కారుపోతుల సాయి మదర్ సోమయలను అరెస్ట్ చేయడం జరిగింది.

***నల్లగొండ టౌన్ :*** నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో తీన్మార్ మల్లన్న నేతృత్వంలో



నిర్వహించిన బీసీ గర్జన సభలో..తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ ఆధిపత్య వర్గాల నేతలు నల్లగొండ జిల్లాలో బీసీలను రాజకీయంగా అణగదొక్కుతున్నారని తన వాణిని వినిపించడంతోనే పాత అక్రమ కేసులో అరెస్టు చేశారని తండు సైదులు గౌడ్ తెలియజేశారు. ఒక పేషీ అటెండ్ కానందుకు అరెస్టు వారెంట్ న్యాయస్థానం జారీ చేయడం జరిగిందని బుధవారం వారంట్ అయితే శుక్రవారం బెయిల్ పిటిషన్ వేయడం జరిగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌంటర్ దాఖాలు చేయాలి అనడంతో నల్లగొండ మొబైల్ కోర్టు జడ్జి 14 రోజుల రిమాండ్‌కి పంపించడం జరిగింది. వారంటైన ఎంతోమందివి, ఎన్నో వందల కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాజకీయ దురుద్దేశంతో కావాలనే శనివారం, ఆదివారం సెలవు రోజులను చూసుకొని అరెస్టు చేసి రిమాండ్ తరలించారని తండు సైదులు గౌడ్ తెలిపారు. నా రిమాండ్ వెనకాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హస్తం ఉందని వారన్నారు. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాలి తప్ప అక్రమ కేసులు బనాయించి అడ్డదారులలో అరెస్టు చేయించడం కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బీసీల పట్ల ఉన్న అక్కసుకు నిదర్శనం అన్నారు. నల్లగొండలో మిర్యాలగూడ కంటే పెద్ద ఎత్తున బీసీ గర్జన సభ పెడతానని చెప్పడంతో జీర్ణించుకోలేని అధికార పార్టీ ఆధిపత్య వర్గాలు ఈ కుట్రలకు తెరలేపాయన్నారు. భవిష్యత్తులో అధికార పార్టీ అక్రమ బనాయింపుల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తానని వారన్నారు. గతంలోనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి ఇద్దరు ఒకటై ఒక ఆక్రమ కేసులో ఇరికించారని వారు గుర్తు చేశారు.

***మోత్కూర్ :*** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర వలిగొండలో



ఉన్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నె బోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, చేతరాశి వెంకన్న, అన్నందాస్ విద్యాసాగర్, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్ తదితరులు ఉన్నారు.

***ఆత్మకూర్(యం) :*** తెలంగాణ రాష్ట్ర ముక్యమంత్రి రేవంత్‌రెడ్డి యాదాద్రిభువనగిరి



జిల్లా పర్యటన సందర్భంగా తెల్లవారి నుండే బీఆర్ఎస్వీ నాయకులను ఆరెస్టు చేయడంను కండిస్తున్నామని జిల్లా కో అర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఆరెస్టులు కాదూ ముక్యం జిల్లాను అన్ని విధాలుగా అబివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు. ఎక్కడ ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాలను ప్రజలు అడుగుతారోనని ప్రతిపక్ష నేతను ఆరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. నేతలను ఆరెస్టు చేసినంత మత్రాన ప్రజలు ఓటుతో తగిన బుద్ది చెప్పుతారని అన్నారు. జిల్లాకు మంజూరు అయిన మెడికల్ కాలేజీ పనులను నేటికి చేపట్టలేదు అని, రైతులకు రైతు రుణమాఫీ చేయలేదని, నేటికి రైతు బందు ఇవ్వాలేదని విమర్శించినారు. ఆరెస్టు అయిన వారిలో ప్రతి కంఠం శంతన్ రాజు, చుంచు నాగరాజు కలరు.

***భువనగిరి :*** గత 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజల అబివృద్దే ధ్యేయంగా పనిచేసిన



పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని భువనగిరి పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ అన్నారు. తప్పుడు హమీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేడు మూసి పాదయాత్ర పేరుతో మరల మూసి పరివహక ప్రాంత ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నడని, ఆనాడు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సాక్షి ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయలేదూ అని, కాని అధికారంలో ఉన్న లేకున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉండి పోరాడే పార్టీ అని అన్నారు. తమను ముందస్తు ఆరెస్టు చేయడం పనికిమాలిన చర్య అని అన్నారు. ఈ ఆరెస్టులో ములకలపల్లి మాజీ ఎంపిటిసి ప్రతిబా రాజేష్ నాయక్ కలరు.

# స్వర్ణగిరిలోని స్వామి వారికి “నిత్య కళ్యాణ మహోత్సవం”

భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరిలో వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింప జేసి సువర్ణ భరిత వజ్రాభారణాలతో సుగంద భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామి వారిని నిత్య కళ్యాణ మహోత్సవంను అర్చక స్వాములు అంగరంగ వైభంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను ఘనంగా నిర్వహించారు.

# కాలువలో పడి యువకుడు మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కళ్లెం సుధాకర్(20) గురువారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకి వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు అతనికోసం వెతుకుతుండగా ఆచూకీ లభించలేదు. అయితే శుక్రవారం ఉదయం సాగర్ ఎడమ కాలువ కట్టపై సుధాకర్ బైక్, సెల్, చెప్పులు కనిపించడంతో అనుమానంతో సుధాకర్ అన్న కళ్లెం నాగరాజు రిజర్వాయర్ వద్ద వెతకగా అక్కడ మృతదేహం దొరికింది. మృతుని అన్న కళ్లెం నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపారు. అయితే యువకుని మృతికి గల వివరాలు ఇంకా తెలియరాలేదు.

# సఖి కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమీషన్ చైర్‌పర్సన్ నేరళ్ల శారద



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని సఖి కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరళ్ల శారద సందర్శించినారు. ఈ సందర్భంగా సఖీ సపోర్ట్ సంస్ద సార్ప్ సంస్ద అధ్యక్షురాలు డా॥ప్రమీల 2019నుండి సఖీలో నమోదైన మొత్తం 1311 కేసుల వివరాలను వివరించారు. చైర్‌పర్సన్ సిబ్బందిని అడిగి అన్ని విషయాలను తెలుసుకుని, షెల్టర్ మరియు సిబ్బంది చేసే పనులు బాగున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహరావు, సి.డి.పి.ఓలు స్వరాజ్యం మరియు శైలజ తదితరులు పాల్గోన్నారు.

**CHANGE OF INCIAL NAME**

I. Dantajam porvataneni Srinivasarao (old name) Parvaltianon S/o Parvathaneni Nagabushana Rao Ocupation, pravetEmploy, Plot No: 101, Rood No: 1, Hemageri colleny, Nalgonda. I have changed my name as **PARVATHANENI SRINIVASA RAO**(new name) for all Purpose.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలం కోయగూరవాని బావి గ్రామానికి చెందిన పులకరం అంజయ్య ముదిరాజ్-లక్ష్మమ్మ దంపతుల కుమారుడు పులకరం కృష్ణ ముదిరాజ్-గాయత్రిల వివాహ మహోత్సవం శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని వేద కన్వెన్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రావులపాటి భాస్కర్, మగ్రత్ సయ్యద్‌మియా, కాంగ్రెస్ నాయకులు బల్గూరి నాగేష్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్, మాజీ సర్పంచులు తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, యనమల కృష్ణ ప్రసాద్, షేక్ మదార్షా,చాడ చక్రవర్తి, నాయకులు శంకర్రావు, ఆడపు లింగయ్య, బొమ్ము అశోక్, ఋషి పాక శ్రీను, సైదులు, భరత్, వేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు మండలం కోయిగూర వాని బావి గ్రామానికి చెందిన పులకరం అంజయ్య ముదిరాజ్- లక్ష్మమ్మ దంపతుల కుమారుడు పులకరం కృష్ణ ముదిరాజ్- గాయత్రిల వివాహ వేడుక శుక్రవారం ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని వేద కన్వెన్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ వేడుకకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెనిగండ్ల పీఏసీఎస్ చైర్మన్ కేవి రామారావు, బల్గూరి నాగేష్ గౌడ్, కొప్పోలు మాజీ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారెపాక నరేందర్, జాల నవీన్ పాల్గొన్నారు.



# హరికిషన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్





మునగాల, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు కామ్రేడ్ చిల్లంచర్ల హరికిషన్ అకాల మృతి కమ్యూనిస్టు పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్య సమస్యతో మృతి చెందిన మునగాల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు చిల్లంచర్ల హరికిషన్ మృతదేహాన్ని వారి నివాసం నందు సందర్శించి వారి భౌతిక గాయం పై జిల్లా సిపిఐ పార్టీబృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి స్వతంత్ర సమరయోధుడు అమరజీవి కామ్రేడ్ చిల్లం చర్ల రఘునాథం అడుగుజాడల్లో నడిచి విద్యార్థి యువజన నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా అనునిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి మండల ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో హరికిషన్ కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగానే కాక జర్నలిస్టుగా గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నేడు వారు అకారణంగా అనారోగ్య సమస్యతో మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి సృజన, మండవ వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నల్లపాటి శ్రీను, కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంది బండ సత్యనారాయణ, సుంకర అజయ్ కుమార్, లింగారెడ్డి, ఎల్పి రామయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిహెచ్ సీతారాం జన సమితి మండల అధ్యక్షుడు వి.మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : డిటిఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలో డిటిఎఫ్ మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇరుగు యాదగిరి, ఉపాధ్యక్షులుగా సుధీర్, మంగు, జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా దామర్ల వెంకన్న, కార్యదర్శులుగా నరసింహచారి, సైదులు, మురళి, రవిలు, కన్వీనర్‌గా శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ధనమ్మ, సుధీర్ కుమార్, జిల్లా కౌన్సిలర్లుగా ఎండి సిద్ధిక్ పాషా, అబ్రహం, దేవేందర్ లు ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు ఎండి సిద్దిక్ పాషా, డిటిఎఫ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన

## సిఐ డి.శ్రీనివాస్‌నాయక్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ నాయక్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాల పైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందుల పై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల పై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930, టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఈ కార్యక్రమం నందు గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ అరుణశ్రీ, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, కానిస్టేబుల్ సైదులు, రాంబాబు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గోమాతకు ప్రత్యేక పూజలు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ఆలయ ఈవో లక్ష్మణరావు, ఆలయ కమిటీ సభ్యులు హరీష్, కృష్ణ ప్రసాద్, అంజయ్య, నరసింహారావు, హనుమంతరావు, కవిత, అర్చకులు హరీష్, మధుసూదనాచార్యులు, భక్తులు కీసర దేవేంద్రచారి, జనగల శ్రీనివాస్ గౌడ్, చెవుగాని రాములు, రవి పోకాల రాజయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దాతలు అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : దాతలు అందిస్తున్న సహకారాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో ఆశీర్వాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ అరివెనుల లెనిన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ ,ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం కాంప్లెక్స్ హెచ్ఎం పెనుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే క్రమశిక్షణ, సమయపాలన పాటించడం వలన ఉన్నతస్థాయికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందంటారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత లెనిన్ ను ఎంఈఓ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు ఉమా, హెచ్ఎం బిల్లా రామనాథం, ఉపాధ్యాయులు నాగశ్రీ, సుధాకర్, అశోక్ కుమార్, సుజాత, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, గీత పాల్గొన్నారు.



# పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రారంభించనున్న మూసి ప్రక్షాళన పునర్జీవన పాదయాత్ర కార్యక్రమానికి వలిగొండ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఖాన్వాయ్ తో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు బండారు లింగారెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి,చురుకంటి చంద్రారెడ్డి,ఆదర్శ రైతు కమిటీ మండల అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,పసుల రవి యాదవ్,దేవరకొండ సాయి, అనంతుల ఆంజనేయులు, లింగమూర్తి,నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మండలంలోని పాటిమట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



సంగెం గ్రామంలో మూసీ నది ప్రక్షాళనకై పాదయాత్రకు విచ్చేయుచున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడానికి చలో సంగెం గ్రామానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసరం మండల పార్టీ ప్రధా న కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రలో పాల్గొన్నారు.

**భువనగిరి :** యూసీ పునర్జీవ సంకల్ప యాత్రకు భువనగిరి మున్సిపాల్



పరిదిలోని 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆద్వర్యంలో నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో తరలిపోయినారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఈ యాత్రకు భువనగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో వలిగొండ మండలం సంగెం భీమలింగం మూసి నది వద్దకు రైతులు,ప్రజలతో కలసి పోయినట్టు,ఈ ప్రాంతం రైతులు,కులవృత్తులు చేసుకుని జీవించే వారు ఈ నీటి వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని,పంటలు కూడ సరైన దిగుబడి రావడంలేదూ అని,ఈ నీటి వలన అనేక రోగాలు ప్రభులుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా ప్రజల అవసరాలను తీర్చడంలో భాగంగా ఈ మూసీ ప్రక్షాలన కార్యక్రమమును చెపట్టడడం జరిగినదని తెల్పారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు ముఖ్యమంత్రికి రుణపడి ఉన్నామని తెల్పారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,మహేందర్,ప్రభాకర్,గోపి, బాబు, ఓంకార్, సుశీల,ప్రమీల,లక్ష్మమ్మ తదితరులు పాల్గోన్నారు.

# రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

### వల్లాపురం లో పిఏసిఎస్ గోదాము ప్రారంభించిన ఎమ్మెల్యే

### సిరిపురంలో కోదండ రామస్వామి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం లో ఎమ్మెల్యే



నడిగూడేం,మేజర్‌న్యూస్:రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం నడిగూడేం మండలం వ ల్లాపురం లో నడిగూడేం పిఏసిఎస్ ఆధ్వర్యం లో 39,5 లక్షల వ్యయం తో నిర్మించిన గోదాముని ప్రారంభించి మాట్లాడారు. రైతులు గోదామును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సిరిపురం లో శ్రీ కోదండ రామస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం లో ఆమే ముఖ్య అథిధిగా పాల్గొన్నారు. సిరిపురం హైస్కూల్ లో నెలకొని ఉన్న సమస్యలపై హెచ్‌ఎమ్ ఉపేందర్ వినతి పత్రం అందజేసారు. అనంతరం కాగిత రామ చంద్రాపురం లో డబుల బెడ్ రూమ్ కాలనీ కి 25 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించారు. సీసీ రోడ్లకు,అంగన్‌వాడీ భవనం కు శంకుస్థపన చేసారు. ఈకార్యక్రమం లో డిసిఓ పద్మ,ఆర్డిఓ సూర్యనారాయణ,తహసిల్దర్ సరిత,ఎంపిడిఓ సయ్యద్ ఇమాం,ఎంపిఓ విజయ కుమారి,ఏఓ లావణ్య,ఏపిఎం రామ లక్ష్మి,పిఏసిఎస్ ఛైర్మన్ లు కొల్లు రామారావు,గోసుల రాజేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు,మాజీ జడ్పీటీసీ బాణాల కవిత,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి వేపూరి తిరపతమ్మ సుధీర్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నళిని రెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ గుండు శ్రీను,నాయకులు గడ్డం మల్లేష్,దున్న శ్రీను,సురేందర్ రెడ్డి,శెట్టి సతీష్,చిన్న గుండు శ్రీను,బిక్షపతి,గుర్రం నీలిమా గాంధీ,గుజ్జా అంజి,దేవబత్తిని రమేష్,కిన్నెర నాగయ్య,పాలడుగు ప్రసాద్,కాసాని వెంకన్న,నాగేందర్ రెడ్డి,పుట్టా రమేష్,వీరా రెడ్డి,శీమగా రెడ్డి,గుండు విజయ రామారావు,రాము, వెంకట్ రెడ్డి,మాధవరావు ఉన్నారు.

# పుష్పాలంకరణ సేవలో లక్ష్మీ నాథుడు

## ప్రత్యేక అలంకరణలో పిల్లలమర్రి చెన్నకేశవస్వామి



సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి ఆల యంలో శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకు లు రఘువరన్ ఆచార్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. కార్తీకమాసం కావటంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ పురాతన ఆలయాలకు నిగూఢ క్షేత్రం అయిన పిల్లలమర్రిలో ఉత్తర ముఖ ద్వారం కలిగి లక్ష్మీ సమేతంగా కోలువు దీరిన చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం వైభవ పేతంగా భక్తుల సహకారంతో పుష్పాలం కరణ సేవ నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తాం అన్నారు. ప్రాశస్త్యం కలిగిన ఆలయంను దర్శించి స్వామీ వారి అనుగ్రహం పోందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త హరిప్రసాద్ ఆలయ ఛైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి, ముదుంబై సారిక, దేవరశేట్టి నరహరి అనసూర్య ,గవ్వ జానకి రెడ్డి విజయలక్ష్మీ, అంకం బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు బాక్సుల పంపిణీ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు, మేకపోతుల గోపి వినోద దంపతు లు తమ పాప హాద్విత పుట్టినరోజు సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు బాక్సులను సీట్లు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల తేజ గౌడ్ అంగన్వాడి టీచర్ ధనమ్మ అనంతు సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రేపు సదర్ సమ్మేళనం

## యాదన్న యాదవ్



నల్గొండ టౌన్, మేజర్ న్యూస్ : ఈనెల 10న నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరిగే యాదవ బలగం సదర్ సమ్మేళనానికి నల్ల గొండ మాజీ శాసనస భ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిని ఆహ్వానిస్తున్న యాద వ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు. దొంగరి శివకుమార్ యాదవ్, యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ ప్రసాద్ యాదవ్, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సుంకరబోయిన సత్యనారాయణ యాదవ్, దోటి వంశి యాదవ్, సుంకరబోయిన వినేష్ యాదవ్, వంగూరి సంపత్ యాదవ్.

# రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆల యంలో జిల్లా మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో మర్యా ద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుభాకాంక్షలు అందజేశారు.

# గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరంలో ఇటీవల జరిగిన ఆంధ్రా బాడీ బిల్డింగ్ పోటీలలో జీవానంద్ రాజ్ సంజయ్ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని కాంగ్రెస్ నాయకులు సులువ చంద్రశేఖర్, యడ్ల విజయ్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీతారాం నగర్‌కు చెందిన సంజయ్‌ను వారు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా జీవితంలో ఏదైనా సాధించవచ్చునని వారన్నారు. కార్యక్రమంలో ఓర్స్ వెంకన్న తోట ఉపేందర్, వెన్నం శ్రీను, వెన్నెం నరసింహారావు, ధార ననరసింహారావు, దగ్గుబాటి రమేష్, ములకలపల్లి రాము, నిస్సార్, కటారి లింగరాజు, దార రమేష్, షేక్ జాకీర్, ములకలపల్లి కొండల్ అశోక్ అజయ్, పాల్గొన్నారు.

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కమీషనర్ రామాంజుల రెడ్డి

భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని భువనగిరి మున్సిపాల్ కమీషనర్ రామాంజుల రెడ్డి దర్శించుకుని,స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.ఆలయ అధికారులు కమీషనర్‌కు స్వామి వారి ప్రత్యేక దర్శనం ద్వార స్వామి వారిని దర్శింపజేసి,ఆలయ అర్చకులు స్వామి వారి ప్రత్యేక అశీస్సులను అందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సన్మానించిన పిసిసి డెలిగెట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనంనకు విచ్చేన తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ముక్యమంత్రి రేవంత్‌రెడ్డిని పిసిసి డెలిగెట్ సభ్యులు తంగళ్ళపల్లి రవి కుమార్ శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చంను అందించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు.

# న్యాయవ్యవస్థ పట్ల ప్రజల ప్రగాఢ విశ్వాసం గర్వ కారణం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్య వ్యవస్థల్లో న్యాయవ్యవస్థ పట్ల ప్రజలు ప్రగాడ విశ్వాసాన్ని కలిగి ఉన్నారని అది తమకు గర్వకారణమని జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ పేర్కొన్నారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని న్యాయస్థానంలో జరిగిన న్యాయ విజ్ఞాన సరస్సులో కక్షిదాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య రాజ్యపాలన కొరకు శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయ శాఖ విభాగాలను ఏర్పరిచారనీ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 50 ప్రకారంగా న్యాయశాఖకు స్వయం ప్రతిపత్తిని కల్పించాలని ఆయన వివరించారు. తద్వారా న్యాయశాఖ ఏ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేయవలసిన అవసరం లేకుండా పోయిందన్నారు. శాసన నిర్మాణ శాఖ రూపొందించే చట్టాలను, వాటిని అమలుపరిచే కార్యనిర్వాహక శాఖ విధులను న్యాయశాఖ పర్యవేక్షించి అట్టి చట్టం రాజ్యాంగబద్ధంగా ఉన్నదా లేదా అని నిర్ధారిస్తుందన్నారు. దేశంలోని పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిలినట్లయితే ఆర్టికల్ 226 ప్రకారం ప్రాథమిక హక్కుల పరిరక్షణ కొరకు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం నిరుపేద నిందితులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడం జరుగుతుందని అలాగే ఆర్టికల్ 29 ప్రకారం ప్రాథమిక హక్కులలో భాగంగా పౌరులకు సత్వర న్యాయం అందించవలసిన ఉన్నదని ఆయన వివరించారు. ఒక ప్రక్క రోజురోజుకు దేశవ్యాప్తంగా వివిధ న్యాయస్థానాలలో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతూ ఉండటం, మరొక ప్రక్క అందుకు అనుగుణంగా అతి స్వల్ప సంఖ్యలో కేసులు పరిష్కరించబడటం వల్ల న్యాయస్థానాలపై పెను వత్తిడి ఏర్పడి పెండింగ్ కేసుల భారం రోజురోజుకు పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ను ఆశ్రయించి ఉచిత సత్వర న్యాయాన్ని పొందవలసిందిగా ఆయన కక్షిదారులకు సూచించారు. అనంతరం న్యాయమూర్తి న్యాయవాదులు, పోలీస్, రెవెన్యూ, న్యాయశాఖ, న్యాయ సేవా సంస్థ శాఖ, కక్షిదారులతో కలిసి నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎంఎస్ రాఘవరావు, వీజీకే మూర్తి, సైదులు, నాగార్జున, నరేష్, రామ లక్ష్మారెడ్డి, మీసాల అంజయ్య, నారాయణరెడ్డి, సంధ్య, చక్రాల వెంకటేశ్వర్లు, జుట్టుకొండ సత్యనారాయణ, ఉదారి యాదగిరి, రమణారెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, ఏజీపీ నట్టే సత్యనారాయణ, హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది శ్యాం కుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్థాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, ’స్థాయి’ (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న ’అహం’తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్థాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన ’పాపానికి’ ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***”జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్చల జలధితరంగ!”...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ”ప్రతిజ్ఞ” చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ”ఒకే దేశం.. ఒకే భాష” అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

”హిందీ దివస్” సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ”భారత యూనియన్”గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ”ఒకే దేశం ఒకే భాష” అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృాఎభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృాఎతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృాఎతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృాఎందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది భారతీయ సాంస్కృాఎతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృాఎత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందూత్వలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృాఎతమైనదీ ఈ దేశం. ”భిన్నత్వంలో ఏకత్వమ”నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!?

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నరసింపురం గ్రామంలో శుక్రవారం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి కోదాడ శాసనసభ్యులు నలమడ పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామస్తులు పుష్పగుచ్చలతో ఇచ్చి, శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆశ, మాజీ జెడ్పిటిసి పుల్లారావు, గురువారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, నరసింపురం గ్రామ అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఉర్లుగొండ గ్రామ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, వివిధ గ్రామాల నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆహారం కోసం కొంగల విహారం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పచ్చని పంట చేలు, గల గల పారే సెలయేళ్ళు,ఆకట్టుకునే చెట్ల కలయికతో పకృతి ఎంతో అందమైనదో చెప్పవచ్చు. అందులో భాగంగా రకరకాల పక్షులు పకృతికి మరింత అందం తీసుకొస్తాయి. వీటిలో కొంగల విహారాన్ని చూస్తే పకృతి ప్రేమికులు పరవశించి పోకుండా ఉండరు. శాలిగౌరారం మండలం ఎన్.జి. కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం ఆలాంటి దృశ్యమే ఆవిష్కృతమైంది. గ్రామంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో తెల్లని కొంగలు సందడి చేశాయి. రైతు పొలం దున్నుతుందగా గుంపులుగా వచ్చిన కొంగలు ఆహారం కోసం వెతకడం కనిపించింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ముగ్గురు అధికారులు సస్పెండ్



గుర్రంపోడు మండలం కొప్పల్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అకస్మాకంగా తనిఖీ చేశారు. పీఏసీఎస్ సెంటర్లో రికార్డులను పరిశీలించిన కలెక్టర్ అవకతవకలకు పాల్పడడంతో సెంటర్ ఇంచార్జి ఏవో రామాంజనేయులు, సీఈ సాయికుమార్, సెంటర్ ఇంచార్జి ధర్మయ్యలను కలెక్టర్ సస్పెండ్ చేశారు.

## అమరవీరుల త్యాగల బాటలో పయనించాలి

### సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్



సమ సమాజ స్థాపన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల బాటలో పయ నించాలని సిపిఐ (ఏం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని కొనిగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి మార్క్సిస్టు సిద్ధాంత కర్తగా 30 సంవత్సరాలు భారత విప్లవోద్యమానికి ఎనలేని కృషి చేశారని,ఆయన జీవితంలో 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపారని కొనియాడారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయింప చేసి అనేక ఉద్యమాలను కొనసాగించారని అన్నారు. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద,మితవాద పెడ ధోరణులపై పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఏం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, అల్లుబెల్లి వెంకట్ రెడ్డి,అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, దగ్గుల మల్లయ్య, మందడి భూపాల్ రెడ్డి,ముప్పణి సుదర్శన్ రెడ్డి,క్రాంతి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ముమ్మరంగా కొనసాగుతున్న కులగణన సమగ్ర కుటుంబ సర్వే

- విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేస్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శులు
- పొరపాట్లు లేకుండా సమిష్టిగా సర్వే చేస్తున్న మండల అధికారులు
- నిరంతరం పర్యవేక్షిస్తున్న మండల ప్రత్యేక అధికారి కే.మురళీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన సమగ్ర కుటుంబ సర్వే మునుగోడు మండలంలో ముమ్మరంగా కొనసాగుతుంది. జిల్లా, మండల అధికారుల ఆదేశాలతో విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజూ వారికి కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ డోర్ స్టిక్కర్లు వేస్తున్నారు.మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి కే.మురళీ పర్యవేక్షణలో తహసిల్దార్ ఏమ్.నరేందర్, మండల అభివృద్ధి అధికారి మేకల విజయ్ భాస్కర్ సలహాలతో ముందుకు సాగుతున్నారు. మండల వ్యాప్తంగా సమిష్టిగా మండల అధికారులతో కలిసి కులగణన సమగ్ర కుటుంబ సర్వే చేస్తూ అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.సమగ్ర కుటుంబ సర్వేపై సూర్య ప్రతినిధి కొన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శిలతో మాట్లాడగా జిల్లా, మండల అధికారుల ఆదేశాలతో మాకు కేటాయించిన గ్రామాలలో ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందితో కలిసి ఒక బాధ్యతాయుతంగా ప్రతి ఇంటిని కవర్ చేస్తున్నామన్నారు. గ్రామాలలో సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరిస్తురన్నారు. ముందుగా గ్రామాలలో వార్డులు వారీగా విభజించి ప్రతి వార్డులో ఉన్న ఇంటికి సీరియల్ నెంబర్‌లను కేటాయించి ఇంటి యజమాని పేరు మీద స్టిక్కర్ అతికించడం జరిగిందన్నారు. మాకు సర్వేలో ఏమాత్రం అనుమానం వచ్చిన సిబ్బందితో కలిసి జిల్లా, మండల అధికారుల సలహాలు సూచనలు చాలా పకడ్బందీగా పూర్తి చేస్తుమన్నారు. ఈ నెల 9 నుంచి ప్రారంభం అయ్యే గ్రామ ప్రజల వివరాలను ఏలాంటి తప్పులు లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇచ్చిన కాలమ్స్‌లో పూర్తి చేస్తామన్నారు. మునుగోడు మండలాన్ని కులగణన సమగ్ర కుటుంబ సర్వేలో జిల్లాలో మొదటి స్థానంలో ఉండే విదంగా అందరం కలిసి సమిష్టిగా పని చేస్తామన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి వరి పంట పై క్షేత్ర ప్రదర్శన

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా, తిరుమలగిరి గ్రామానికి చెందిన నీరుటి సత్యనారాయణ సాగుచేసిన నూజివీడు సీడ్స్ వారి సంధ్య వరి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. టిఎస్ఎల్ సైదులు మాట్లాడుతు గత 50 సంవత్సరాలకు పైగా రైతులకు నాణ్యమైన, ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందిస్తున్నారు. తద్వార ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయి అన్నారు. అందులో భాగంగా వచ్చిన సంధ్య 9359 రకం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. అగ్గి తెగులు, దోమకాటును సమర్ధవంతంగా తట్టుకుంటుదన్నారు ప్రతీ కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి కూడ అధికంగా వస్తుంది అన్నారు. వానాకాలం, యసంగి రెండు పంటలకు అనుకూలం, ఈ కార్యక్రమానికి డిస్ట్రిబ్యూటర్ కోటేశ్వర రావు మాట్లాడుతు గత 30 సంవత్సరాలుగా నూజివీడు కంపనీ విత్తనాలు అమ్ముతున్నము తీసుకెళ్లిన ప్రతీ రైతు సంతోషంగా ఉన్నారు అన్నారు, ఈ క్షేత్ర ప్రదర్శనకు వచ్చిన డీలర్స్ సంధ్య వరి క్షేత్రంను చూసి చాలా బాగుందన్నారు వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేసిన్నారు అలాగే కంపనీ ప్రతినిధి ఎంఒ రాము, ఎంపీడీవో బాలకృష్ణ పాల్గోన్నారు.

